

2 లో

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఖేడ్ డివిజన్ సహాయ కార్యదర్శిగా ఎం.ఏ. రషీద్




# సంగారెడ్డి మెదక్

మంగళవారం 08 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:11


# నర్సాపూర్ లో విజయోత్సవ ర్యాలీ

# 1000 రోజుల పూర్తి సంబరాలు



నర్సాపూర్ 7 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) పిలుపు మేరకు నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ వికాస యాత్ర ఘనంగా నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి ముందుగా పట్టణంలోని శ్రీ మల్లన గుడి వద్ద నుండి ప్రారంభమై నర్సాపూర్ చౌరస్తా వరకు ఈ వికాస యాత్ర నిర్వహించి కాంగ్రెస్ పార్టీ జెండాలతో విజయోత్సాహాన్ని చాటిచెప్పారు.

మిగతా 2 లో








# మంత్రి చొరవతో జోగిపేటకు మరో మైలురాయి

## - రూ.3.83 కోట్లతో నూతన ఆర్డీఓ కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ

అందోల్, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):

అందోల్–జోగిపేట ప్రాంతంలో పరిపాలనా సేవలను మరింత బలోపేతం చేసే దిశగా మరో అడుగు పడింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ప్రత్యేక చొరవతో జోగిపేటలో నూతన ఆర్డీఓ కార్యాలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వెనుక నిర్మించనున్న ఈ భవనానికి మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. రూ. 3.83 కోట్లతో జీ+1 భవనంగా ఆర్డీఓ కార్యాలయంతో పాటు నివాస క్వార్టర్స్ నిర్మించనున్నారు. ఆర్డీఓ కార్యాలయం జోగిపేటలోనే అందుబాటులోకి రావడంతో రెవెన్యూ, పరిపాలనా వ్యవహారాల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది. దీంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కానున్నాయి.

మిగతా 2 లో

# నర్సాపూర్ లో విజయోత్సవ ర్యాలీ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమే ఈ 1000 రోజుల పాలన అని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని పారదర్శకమైన, ప్రజా అనుకూలమైన పాలన అందిస్తోందని చెప్పారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రైతులకు రైతు భరోసా, పంట రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, విద్యార్థులకు మరియు యువతకు ఉపాధి, విద్యా అవకాశాలు కల్పించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికే అమలులో ఉన్నాయని వివరించారు.ప్రజలపై ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన అనేక రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెట్టిందని, రైతాంగం, మహిళలు, ల









# మంత్రి చొరవతో జోగిపేటకు మరో మైలురాయి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనరసింహ చొరవతో జోగిపేట అభివృద్ధిలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. మౌలిక వసతులతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి రావడం పట్టణ ప్రగతికి దోహదపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, తహసీల్దార్ మధుకర్ రెడ్డి, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పడిగే సత్యం, కౌన్సిలర్లు కోషికే రాజశేఖర్, మర్రి అరుణకుమారి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఆర్అండ్బీ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.







# టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఖేడ్ డివిజన్ సహాయ కార్యదర్శిగా ఎం.ఏ. రషీద్

మొదటిపేజీ తరువాయి

**కల్హేర్, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజేఐజేయూ) ఖేడ్ డివిజన్ సహాయ కార్యదర్శిగా కల్హేర్ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఏ. రషీద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నారాయణఖేడ్‌లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు రషీద్‌ను సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రకటించారు. సుదీర్ఘకాలంగా జర్నలిస్టుగా సేవలందిస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రషీద్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల డివిజన్ పరిధిలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు రషీద్‌కు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తూ యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**మెదక్ (ప్రజాజ్యోతి)**

పెండింగ్ దరఖాస్తులపై తక్షణమే చర్యలు చేపట్టాలి: కలెక్టర్ ప్రతిమా సింగ్మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై మొత్తం 61 దరఖాస్తులు అందాయి. వీటిలో భూభారతికి సంబంధించి 22, ఇందిరమ్మ ఇళ్లకు 9, పెన్షన్లకు 5, ఇతర సమస్యలకు సంబంధించి 25 దరఖాస్తులు ఉన్నాయి.అనంతరం సీఎం ప్రజావాణి, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను కూడా సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.



# ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు

## - ఇందిరమ్మ ఇల్లు,ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ మంజూరుతో పాటు పలు సమస్యలపై వినతులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 07:**



శివ్వంపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు,ప్రజాప్రతినిధులు అధికారులకు దరఖాస్తులు సమర్పించారు.శివ్వంపేట గ్రామానికి చెందిన బి.దుర్గయ్య తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.చిన్న గొట్టిముక్కుల కొత్త కాలనీలో మ్మఓహెచ్ఎస్ఆర్ (ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్) ట్యాంక్ మంజూరు చేయాలని సర్పంచ్ అధికారులను కోరారు.అలాగే తూప్రాన్‌సంగారెడ్డి హైవేపై చండి గ్రామం సబ్‌స్టేషన్ వద్ద రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని శివ్వంపేట గ్రామానికి చెందిన బి.రవి దరఖాస్తు సమర్పించారు.ఇతర సమస్యలపై కూడా పలువురు దరఖాస్తులు అందజేశారు. వివాహమైన మహిళలకు తులం బంగారం,అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు,రైతులందరికీ రైతు భరోసా,వడ్లకు బోనస్,రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం,నిరుద్యోగ భృతి,విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్,బీసీ,ఎస్సీ వెల్ఫేర్ కింద ఆర్థిక సహాయం అందించాలని కోరారు.అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని,అక్రమంగా నమోదైన కేసులను ఎత్తివేయాలని కోరుతూ శివ్వంపేట గ్రామానికి చెందిన పబ్బ రమేష్ గుప్త,గోమారం చంద్ర గౌడ్ తో పాటు పలువురు దరఖాస్తులు సమర్పించారు.అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి,సంబంధిత శాఖల ద్వారా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. బీఆర్ఎస్ నేతల డిమాండ్

## - అభివృద్ధి పనులకు నిధుల కొరత.. ఆర్డీఓకు బీఆర్ఎస్ వినతి

## - మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 07:**

మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని, ప్రభుత్వ నిధులు విడుదల చేయడంలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం తూప్రాన్ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు మున్సిపల్ పరిధిలోని పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తయినా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేసి, ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా 22 ఏ జీవోతో పేద ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.తూప్రాన్ మున్సిపల్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేసి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే రానున్న రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని రవీందర్ గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు రాథోడ్ జైపాల్ నాయక్, చెలిమెల రాములు, సత్యలింగం, బొడ్డు రాధా శ్రీనివాస్, ఐలేష్ యాదవ్, నర్సంపల్లి సర్పంచ్ భాస్కర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, బుక్క విజయ్, మైనార్టీ నాయకులు సత్తార్ తదితరులు పాల్గొన్నారు.






# శివ రూపంలో ఆంజనేయస్వామి దర్శనం

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 07:**

శివ్వంపేట మండలం చాకరి మెట్ల శ్రీ సహకార హనుమాన్ దేవాలయంలో శ్రావణమాసం చివరి సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజాప్రభు శర్మ,శ్రీ ఆంజనేయస్వామి వారికి శివ రూపాలంకరణ చేశారు.శివలింగ రూపంతో పాటు ప్రత్యేక పుష్పమాలలు,బిల్వదళాలతో స్వామివారిని సుందరంగా అలంక రించారు.శివ రూపంలో అలంకరించిన ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు.స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.శివ రూపంలో కొలువుదీరిన ఆంజనేయస్వామిని దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.ఆలయ ప్రాంగణం భక్తుల సందడి తో హనుమాన్ నామస్మరణతో మార్మోగింది.



# రైతుల సమస్యలను పరిష్కరించాలి

## కలెక్టర్‌కు తెలంగాణ రైతు రక్షణ సమితి వినతి,,

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 07:**

తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మైసయ్య యాదవ్ మాట్లాడుతూ.. రైతులకు యూరియా కొరత లేకుండా యూరియా యాప్ ద్వారా మండలాల వారీగా పంపిణీ చేయాలని, ఉదయం,సాయంత్రం ప్రత్యేక సమయాలను కేటాయించి రైతులకు సులభంగా యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రస్తుతం వర్షాలు సరిగా లేకపోవడంతో పంటలను కాపాడుకునేందుకు సాగునీటి అవసరం పెరిగిందని,విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్‌ను కోరారు.అలాగే రైతు బీమా పథకం ఆగస్టు 13తో ముగిసినందున, గతంలో అమలు చేసిన విధంగానే రైతు బీమా పథకాన్ని కొనసాగించి రైతు కుటుంబాలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు,గతంలో సన్న వడ్లలో 33 రకాల ధాన్యాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించిన ప్రభుత్వం,ప్రస్తుతం కేవలం ఏడు రకాలకే రూ.500 బోనస్ అందిస్తామని ప్రకటించడం వల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. అందువల్ల గతంలో మాదిరిగానే 33 రకాల సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల సమస్యలపై కలెక్టర్ స్పందిస్తూ.. యూరియా పంపిణీని మండలాల వారీగా చేపట్టేలా చర్యలు తీసుకుంటామని,విద్యుత్ కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సన్న వడ్ల బోనస్,రైతు బీమా అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంతంగారి వెంకటేశం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి పరశు రాం యాదవ్,జిల్లా సభ్యులు పెద్దకోళ్ల మల్లేష్తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# 420 హామీలు.. 13 డిక్లరేషన్లు.. 6 గ్యారంటీలు.. ప్రజలకు మిగిలిందేమిటి?

**- వెయ్యి రోజులు.. వాగ్దానాలు ఎన్నో.. అమలు మాత్రం శూన్యం!**

**- ఆటో కార్మికులకు రూ.24 వేల బకాయి.. మాట తప్పిన కాంగ్రెస్..**

**-ఆటో కార్మికులకు రెండేళ్లుగా రూ.24 వేల బకాయి..**

**- హామీలతో గద్దెనెక్కి.. అమలులో చేతులెత్తేశారు!**

**- వాగ్దానాలు వందలు.. అమలు మాత్రం సున్నా!**

**- మాట ఇచ్చారు.. మరిచారు.. ప్రజలను మోసం చేశారు!**

**- మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి...**

**మెదక్ (ప్రజాజ్యోతి)**

ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు పూర్తయినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు.ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ చేపట్టిన



పోరుబాటలో భాగంగా పద్మ దేవేందర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి అకిరెడ్డి. కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్ల, బీఆర్ఎస్ శ్రేణులు, ఆటో డ్రైవర్లు భారీ ఆటో, బైక్ ర్యాలీ నిర్వహించారు. మెదక్ వ్యవసాయ మార్కెట్ కమాన్ నుంచి కలెక్టరేట్ వరకు ఆటోలతో ర్యాలీ చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.12 వేల జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని మరిచిపోయిందని విమర్శించారు. నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.12 వేల జీవనభృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా అమలు చేయలేదని అన్నారు. దీంతో ఒక్కో ఆటో కార్మికుడికి రూ.24 వేల బకాయి పడిందని పేర్కొన్నారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు.



మహిళలు, నిరుద్యోగులు, ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని అన్నారు. హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని.. ప్రజలు, నిరుద్యోగులు, ఆటో కార్మికుల పక్షాన మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.రూ.12 వేల జీవనభృతి, మహిళలకు రూ.2,500 సాయం, ఆటో కార్మికులకు రూ.12 వేల ఆర్థిక సాయం సహా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణమండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అడవికి కట్టెలు కోసం వెళ్లిన రైతు మృతి

## ఉడుము కేసులో వేధింపులే కారణం

మెదక్ (ప్రజాజ్యోతి)



ఉడుమును నువ్వే పట్టుకున్నావు అంటూ బీట్ ఆఫీసర్ అర్జున్ కార్యాలయం తీసుకెళ్లారని కుటుంబ సభ్యుల ఆరోపణ అడవికి కట్టెల కోసం వెళ్లిన రైతు మృతి చెందడం మెదక్ మండలం పాతూర్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నింపింది ఉడుము పిల్లలను పట్టుకున్నావంటూ అటవీ శాఖ బీట్ ఆఫీసర్ అర్జున తనను కార్యాలయానికి దూసుకెళ్లి విచారించారని ఆ తర్వాత వేధింపుల గురయ్యాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ వేధింపుల భయంతోనే పోచయ్య తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని వారు ఆరోపిస్తున్నారు పాతూరు గ్రామానికి చెందిన బస్సా పోచయ్య (55 )ఇంట్లో శ్రీమంతం కార్యక్రమం ఉండటంతో వంటచేరుకు కోసం అడవికి వెళ్ళినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు ఆయనతో పాటు ఉన్న కుక్క అడవిలో ఓ ఉడుము పిల్లలను గుర్తించినట్టు చెప్పారు ఈ విషయం అడవి శాఖ అధికారులు దృష్టికి వెళ్లడంతో ఉడుము నువ్వే పట్టుకున్నావు అంటూ బీట్ ఆఫీసర్ వేధించాడని ఈ వేదనలతోనే పోచయ్య మృతి చెందాడని పోచయ్య మృతితో పాతూర్ గ్రామంలో విషాదం నెలకొంది కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులను ఈ సంఘటన కలిసి వేశాయి ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టి బీట్ ఆఫీసర్ అర్జున్ తో పాటు ఘటనకు బాధ్యులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బంది పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు విచారణ పేరుతో నిజంగానే దాడులు వేధింపులు జరిగాయా పోచయ్య మృతికి అవే కారణమా అనే అంశంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిజాలను బయటపెట్టాలని గ్రామస్తులు కోరారు ఉడుము వ్యవహారం నుంచి రైతు మృతి వరకు జరిగిన పరిణామాలపై పూర్తిస్థాయి విచారణ జరిగితే నే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ ఆందోళన.. నాయకుల అరెస్ట్.

కల్హేర్, సెప్టెంబర్ 7: ప్రజా జ్యోతి.

చలో అసెంబ్లీ' కార్యక్రమానికి వెళ్లకుండా కల్హేర్ మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అరవింద్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లుతోందని విమర్శించారు. బకాయిలను వెంటనే చెల్లించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ కే సంగమేశ్వర్ .బేత్తయ్య. కస్ప చందు.నాయకులు పాల్గొన్నారు..



# డీఏలు.. బిల్లులు.. ఓపీఎస్.. ఫిట్‌మెంట్.. తేల్చాల్సిందే!

### - ఉద్యోగుల హక్కుల సాధన సభకు సమాయత్తం..

### - సమస్యలు పరిష్కరించే వరకు నిరంతర ఉద్యమం: జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్

మెదక్ (ప్రజాజ్యోతి)

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదిక ఆధారంగా ఉద్యోగులకు మెరుగైన ఫిట్‌మెంట్‌ను వెంటనే ప్రకటించాలని కోరారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో ఈ నెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఉద్యోగుల హక్కుల సాధన సభకు సంబంధించి ఉమ్మడి మెదక్ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో సన్నాహక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ.. ఇప్పటికే ఆరు విడతల కరువు భత్యం (డీఏ) పెండింగ్‌లో ఉందని, వాటిని ఒకే దఫాలో విడుదల చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సొమ్ము ప్రభుత్వం వద్ద నిలిచిపోయి, అవసరాలకు ఉపయోగపడక ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగి 1.5 శాతం కాంట్రిబ్యూషన్‌తో అమలు చేస్తున్న నగదు రహిత ఆరోగ్య కార్డులు అనేక ఆస్పత్రుల్లో చెల్లుబాటు కాకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

#### కుటుంబ సభ్యులతో తరలిరావాలి

#### జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు

మాట్లాడుతూ ఈ నెల 10న హైదరాబాద్‌లో జేఏసీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఉద్యోగుల హక్కుల సాధన సభకు ఉద్యోగులు కుటుంబ సభ్యులతో హాజరై తమ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయాలని కోరారు.

#### సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం

మెదక్ జిల్లా జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ మాట్లాడుతూ.. ఉద్యోగుల ప్రధాన సమస్యలైన పీఆర్సీ ఫిట్‌మెంట్, ఆరు విడతల డీఏలు, ఉద్యోగులువిశ్రాంత ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, పాత పెన్షన్ విధానం, ఆరోగ్య కార్డుల పకడ్బందీ అమలు అనే ఐదు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు నిరంతర ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

అంతకుముందు జేఏసీ రాష్ట్ర ప్రతినిధులు దామోదర్‌రెడ్డి, గజేందర్, అనిల్, మధుసూదన్‌రెడ్డి, సోమయ్య, అబ్దుల్లా, లక్ష్మారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల జేఏసీ చైర్మన్లు జావిద్ అలీ, పరమేశ్వర్, అలుక కిషన్ తదితరులు మాట్లాడారు. ఉద్యమం క్షేత్రస్థాయి ఉద్యోగి వరకు చేరిందని, ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం చలో హైదరాబాద్ పోస్టర్లు రిలీజ్ చేశారు.





సన్నాహక సభలో టీఎన్జీవో రాష్ట్ర నాయకులు ఉమా, రాజకుమారి, అనురాధతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాల జేఏసీ ప్రతినిధులు రాజ్ కుమార్, విటల్, రవి, అశోక్ కుమార్, వైద్యనాథ్, నాగభూషణం, సంతోష్, రాజగోపాల్ గౌడ్, యాదగిరి, పద్మారావు, మానయ్య, సౌమ్యా నాయక్, రామచంద్రం, ప్రసాద్, నర్సింగరావు, సబ్బాని శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి, శ్రీహరి, ఉమ్మడి జిల్లా టీఎన్జీవో ప్రతినిధులు ఇక్బాల్ పాషా, పజాలుద్దీన్, శంకర్, శివాజీ, కిరణ్ కుమార్, రాధా, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్, మరియా, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, శేషాచారి, ప్రభాకర్, రామా



గౌడ్, ధర్మాచందర్, బలరాం, భాస్కర్, ప్రమోద్, ప్రశాంత్, సంతోష్, రాకేష్, శ్రీ హర్ష, రిజ్వాన్ అలీ, శేఖర్, లింగమూర్తి, శివరాం, మహేందర్ రెడ్డి, హారిక, సరస్వతి, మల్లిక, చంద్రశేఖర్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజీవరెడ్డి క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజలు

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 7, ప్రజాజ్యోతి:**

40 ఏళ్లుగా రహదారి కోసం ఎదురుచూస్తున్న తమ కలను నెరవేర్చి, తుర్కపల్లి నుంచి కద్పల్ వరకు నూతన రహదారి నిర్మాణం చేయించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి కృతజ్ఞతగా నాలుగు గ్రామాల ప్రజలు భూలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లిలోని భూలక్ష్మి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో తుర్కపల్లి, పోతన్‌పల్లి, పల్గుతండా, సిర్గాపూర్ మండలం కద్పల్ గ్రామాల సర్పంచులు ప్రతాప్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డితో పాటు ఆయా గ్రామాల ప్రజలు పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ఆయు రారోగ్యాలతో, సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని గ్రామస్తులు మొక్కుకున్నారు. తుర్కపల్లి నుంచి కద్పల్ వరకు రహదారి నిర్మాణంతో తమ 40 ఏళ్ల చిరకాల కోరిక నెరవేరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కద్పల్ గ్రామ ప్రజలకు నారాయణఖేడ్‌కు వెళ్లేందుకు సుమారు ఆరు కిలోమీటర్ల దూరం తగ్గిందని తెలిపారు. ఈ రహదారి నిర్మాణం తమకు ఎంతో ప్రయోజనం చేకూర్చిందని, ఎమ్మెల్యే సంజీవరెడ్డికి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫీజు బకాయిలపై బీజేపీ పోరుబాట.. అరెస్టులతో మరింత ఉద్ధృతం

**వట్పల్లి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

విద్యార్థుల ఫీజు బకాయిలు, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. కార్యక్రమానికి శాంతియుతంగా తరలివెళ్తున్న బీజేపీ నాయకులను వట్టపల్లి పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి యాదయ్య, వెంకట్రావ్, సంగమేశ్వర్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు బకాయిల సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లే వారిని అరెస్ట్ చేయడం సమంజసం కాదన్నారు. అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును ఎవరూ అడ్డుకోలేరని ఆయన పేర్కొన్నారు. ఫీజు బకాయిలు సహా విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## - పీస్ కమిటీ సమావేశంలో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్

**మెదక్ (ప్రజాజ్యోతి)**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ సూచించారు పండగ వేల చిన్నపాటి నిర్లక్ష్యం కూడా అవాంఛనీయ సంఘటనలకు దారితీయకుండా నిర్వాహకులు భక్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ భద్రత ఏర్పాట్లపై సోమవారం పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన మంజీరా గార్డెన్ లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డి.ఎస్.పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గణనాథుని ఉత్సవాలు భక్తి ఐక్యత సోదరా భావానికి ప్రతీకగా నిలవాలని అన్నారు మండపాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి వినాయక మండపాల ఏర్పాట్లు ముందస్తు గా పోలీసు విద్యుత్ శాఖ గ్రామపంచాయతీ అనుమతులు తప్పనిసరి అని సూచించారు వినాయక విగ్రహాల నిమజ్జన సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులు కుంటలు ఇతర నీటి వనరుల్లో లోతైన ప్రాంతాలకు వెళ్ళవద్దని ఈతరాని వారు నీటిలోకి దిగకూడదని హెచ్చరించారు చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ



వహించాలని నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు పాటించాలని తెలిపారు మన ఆనందం మరొకరికి అసౌకర్యంగా మారకుండా ప్రతి ఒక్కరి భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని డిఎస్పీ సూచించారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అందుబాటులో ఉంటారని ఏదైనా సమస్య లేదా అనుమానాస్పద పరిస్థితి కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# రోస్టర్ పాయింట్ సవరించాలని కలెక్టరేట్ ముందు మాలల ధర్నా





**మెదక్ (ప్రజాజ్యోతి)**

ఎస్సీ వర్గీకరణ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రోస్టర్ పాయింట్ ను సవరించాలని డిమాండ్ చేస్తూ మాల కోఆర్డినేషన్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం నాడు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మాలల జేఏసీ జిల్లా చైర్మన్ జె ల్ల సుధాకర్, కో చైర్మన్ కల్లూరు సంజీవ, ఎంసీఏ రాష్ట్ర కమిటీ సభ్యులు పి .శంకర్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా హడావిడిగా ఎస్సీ వర్గీకరణ చేయడం వల్ల మాలలు విద్యా ఉద్యోగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. మాలల జనాభాను తక్కువ చూపించి, దళితుల సామాజిక హార్దిక సర్వే నిర్వహించకుండానే వర్గీకరణ చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్గీకరణ తర్వాత కొత్తగా అమలులోకి వచ్చిన రోస్టర్ మాలలకు 22 పాయింట్లు కేటాయించడం వల్ల విద్యా ఉద్యోగాలలో తీవ్రంగా మాల విద్యార్థులు యువకులు నిరుద్యోగులు, ఉద్యోగులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లు ఆర్టీసీ, శ్రీనిధి పోలీసు, శాతవాహన యూనివర్సిటీ తదితర ఉద్యోగ నియమకాలలో మాలలకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక మాలల రోస్టర్ పాయింట్ ను 22 నుంచి పది లోపు తగ్గించి ప్రతి 10 రోస్టర్ పాయింట్ లో ఒక రోస్టర్ పాయింట్ ను మాలలకు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే



పెద్ద హేతున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

**ర్యాలీ ఉద్రిక్తత**

ధర్నా శిబిరం నుండి కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం వరకు మాలలు ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ గేటు ముందు బైఠాయించారు. అనంతరం ప్రజావాణిలోకి చుచ్చుకెళ్ళినందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోగా ఆందోళనకారులకు పోలీసులకు తోపులాట జరిగింది. మాలల ప్రతినిధి బృందాన్ని కలెక్టర్ వద్దకు పోలీసులు తీసుకెళ్లారు. ప్రజావాణిలో కలెక్టర్ వినతి పత్రం సమర్పించి రోస్టర్ వల్ల జరుగుతున్న అన్యాయాన్ని కలెక్టర్ కు వివరించి ప్రభుత్వానికి తమ లేఖని పంపాలని నాయకుని కోరారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ నాయకులు దుబాసి సంజీవ్, ప్రసాద్, ఆనంద్ కుమార్, శివ, యాదగిరి, నరేష్, మహి పాల్, సామా ల,అశోక్, వెంకటేశ్వర్లు, పెంటయ్య, మై సయ్య, సంజీవ్, కిరణ్, ది రాములు, బేగర్ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# గోపాల కాల్వల పూజలు..

## - శివుడు, ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకాలు





**మెదక్ (ప్రజాజ్యోతి)**

ఆఖరి ఆషాఢ శ్రావణ సోమవారం సందర్భంగా పాపన్నపేట మండల కేంద్రంలోని పద్మశాలి కులసంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గోపాల కాల్వల పూజలతో పాటు శివుడు, ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించడంతో ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. ఈశ్వరాలయం ప్రధాన అర్చకులు చెరుపుపల్లి విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో శివలింగానికి అభిషేకం, పత్రపూజతో పాటు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, నవగ్రహ దేవతల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలను సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల ఆధ్యాత్మికత, శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అనంతరం గ్రామంలోని వివిధ ఆలయాలలో ప్రధాన కూడళ్ల వద్ద ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు ఈ వేడుకల్లో పద్మశాలి కులస్తులు పెద్దలు యువకులు చిన్నారులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు ఉట్టికొట్టే కార్యక్రమం గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

పూజా కార్యక్రమాల అనంతరం పద్మశాలి కుల దైవ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించారు భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులసంఘం ప్రతినిధులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరెస్టులకు నిరసనగా బీఆర్ఎస్ రాస్తారోకో

## - ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని డిమాండ్




**అందోల్, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులను నిరసిస్తూ జోగిపేట పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ నిరసనలో ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. శాసనసభ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ఇతర ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని నాయకులు ఆరోపించారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బేషరతుగా విడుదల చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పి.జైపాల్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు పి.నారాయణ ముదిరాజ్, డి.బి.నాగభూషణం,



మాజీ ఎంపీపీలు రామగౌడ్, జె.బాలయ్య, కౌన్సిలర్లు పట్లూరి శివశేఖర్, నాగరత్నం గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంతలను పూడ్చిన సర్పంచ్

**మెదక్ (ప్రజాజ్యోతి)**

రామయంపేట్ మండలము ఝాన్సీ లింగాపూర్ గ్రామం వద్ద రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతలను జెసిబి సహాయంతో పూడ్చిడశీ జరిగింది. సర్పంచ్ మానేగల రామకృష్ణ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో మట్టి వేసి రహదారిని చదును చేశారు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు పలువురు గుంతల్లో పడి గాయల పాలైన సంఘటన ఉన్నాయని పేర్కొన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా గుంతలను పూడ్చివేసినట్టు సర్పంచ్ తెలిపారు ఇలాంటి నాణ్యత లోపం అయిన పనులు చేయవద్దని ఈ గుంతలను సిమెంట్ మరియు కాంక్రీట్ తో నింపాలని గ్రామస్తులు వార్డ్ సభ్యులు సర్పంచ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన సయ్యద్ అక్బర్‌కు సన్మానం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 7, ప్రజాజ్యోతి:**

రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి నారాయణఖేడ్ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన సయ్యద్ అక్బర్‌ను సోమవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సన్మానించారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన సయ్యద్ అక్బర్ రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ కాంపిటీషన్‌లో ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహారెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ నారాయణఖేడ్ ప్రాంతానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయ మన్నారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరమేశ్వర్, నజీబ్, పరశురాం, ముజమ్మిల్, నగేష్, విజయ్ బుజ్జి, అంబాదాస్, రవీందర్ నాయక్, ఉబేద్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# హామీల అమలుపై బీఆర్ఎస్ వినతిపత్రం

## - ప్రజా వాణి వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిరసన



**అందోల్, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా జోగిపేటలో పార్టీ నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, వెయ్యి రోజులు గడిచినా అనేక హామీలు అమలు కాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఇదే అంశంపై నిరసన కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్




చైర్మన్ పి.జైపాల్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు పి.నారాయణ ముదిరాజ్, డి.బి.నాగభూషణం, మాజీ ఎంపీపీలు రామగౌడ్, జె.బాలయ్య, కౌన్సిలర్లు పట్లూరి శివశేఖర్, నాగరత్నం గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వట్పల్లి మండలంలో మండల స్థాయి క్రీడా పోటీలు

### - విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

**వట్పల్లి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లావట్పల్లి మండలంలో 70వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఎన్. రంజిత్‌కుమార్ తెలిపారు. పోటీల నిర్వహణకు సంబంధించి మండల వనరుల కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్, సంగ్రామ్, వెంకటేశం, అరుణలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా క్రీడా పోటీల నిర్వహణ, విద్యార్థుల భాగస్వామ్యం, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, తదుపరి జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక తదితర అంశాలపై చర్చించారు. సెప్టెంబర్ 10న అండర్-14, అండర్-17 బాలికలకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు, 11న ఇదే విభాగాల్లో బాలురకు పోటీలు నిర్వహించనున్నారు.పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి అర్హత కలిగిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో ప్రతిభ, క్రమశిక్షణ, పోటీతత్వం పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు.



# వివాదాలతో నిప్పంటించుకున్న యువకుడు



**మెదక్ (ప్రజాజ్యోతి)**

రామయంపేట్ పోలీస్ స్టేషన్ లో సోమవారం తీవ్ర కలకలం చోటుచేసుకుంది పట్టణానికి చెందిన పెయింటర్ దుర్గాప్రసాద్ (సోను) పోలీస్ స్టేషన్లోనే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతనిని తోలుతా స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతని శరీరం సుమారు 90% కాలిన గాయాలైనట్లు సమాచారం.స్థానికులు పోలీసులు వివరాల ప్రకారం దుర్గాప్రసాద్ సోమవారం



రామయంపేట్ పోలీస్ స్టేషన్కు వచ్చారు. అనంతరం తన వెంట తెచ్చుకున్న పెట్రోలు ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు. దీంతో స్టేషన్ ఒక్కసారిగా మంటలు చెలరేగా అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు ఈ క్రమంలో ఓ హెడ్ కానిస్టేబుల్ కు కూడా గాయాలైనట్టు సమాచారం కాగా దుర్గాప్రసాద్ పై ఒక యువతీతో కొనసాగుతున్న వివాదం కారణమై ఉండొచ్చని తెలుస్తుంది పట్టణానికి చెందిన ఓ యువతి ప్రేమ పేరుతో వేధిస్తున్నట్టు ఆమె గత మే నెలలో షీ టీంకు ఫిర్యాదు చేసినట్టు రామయంపేట్ సిఐ సైదా నాయక్ తెలిపారు తాజాగా మరోసారి వేధింపుకు గురి చేస్తున్నాడని అంటూ యువతి తల్లిదండ్రులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆయన పేర్కొన ఈ పరిణామాల నేపథ్యంతో దుర్గాప్రసాద్ మనస్థాపానికి గురై పోలీస్ స్టేషన్కు వచ్చి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికంగా చర్చ జరుగుతుంది అయితే ఈ ఘటనకు దారి తీసిన పూర్తికారాలను ఇంకా తెలియాల్సి ఉంది ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ

## - విద్యార్థుల క్రీడా కలలకు కామధేను ఫౌండేషన్ బాసట.

## - ఫౌండేషన్ చైర్మన్ పుంజాల వెంకటేష్

**కల్హేర్, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని మాసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కామధేను ఫౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి బి. సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కామధేను ఫౌండేషన్ చైర్మన్ పుంజాల వెంకటేష్ హాజరై







విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కల్హేర్ మండల విద్యాధికారి బి. సురేష్ అభ్యర్థన మేరకు తొలిసారిగా కల్హేర్ మండలంలోని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేసినట్లు పుంజాల వెంకటేష్ పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## - ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి

## - అదనపు కలెక్టర్ పాండు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి:--**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు, వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ పాండు ఆదేశించారు.సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈవో జానకిరెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రధానంగా హాస్టల్స్ అడ్మిషన్లు, హౌసింగ్, పౌర సరఫరాలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులు వస్తున్నాయని, ఆయా శాఖల అధికారులు వీటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో జిల్లావ్యాప్తంగా



మొత్తం 80 ఫిర్యాదులు, వినతులు అందాయని అధికారులు తెలిపారు. ఇందులో కలెక్టరేట్‌లో 50, సంగారెడ్డి డివిజన్‌లో 24, జహీరాబాద్ డివిజన్‌లో 5, నారాయణఖేడ్ డివిజన్‌లో 1 ఫిర్యాదు, వినతి



అందగా, అందోల్ డివిజన్‌లో ఎలాంటి ఫిర్యాదులు అందలేదు.అదేవిధంగా జిల్లాలోని మండల స్థాయిలో ఆందోల్, చౌటకూర్, గుమ్మడిదల, హత్నూర, ఝరాసంగం, జిన్నారం, కల్హేర్, కంది, కంగ్టి, కోహీర్, కొండాపూర్, మనూర్, మొగుడంపల్లి, మునిపల్లి, నాగలిగిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, న్యాల్కల్, పటాన్‌చెరు, పుల్కల్, రాయికోడ్, సదాశివపేట, సిర్గాపూర్, వట్టిపల్లి, సంగారెడ్డి, జహీరాబాద్ మండలాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాలకు మొత్తం 317 ఫిర్యాదులు, వినతులు అందినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.ప్రజావాణిలో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి, పోలీస్, ఎంప్లాయ్‌మెంట్, ఎస్సీ, బీసీ అభివృద్ధి, సహకార, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, వ్యవసాయం, డీఆర్డీఏ, మిషన్ భగీరథ, నీటిపారుదల, ఆర్ సి ఓ- ఎస్సీ, ఎస్టీ, బీసీ , మున్సిపల్, విద్య, పౌర సరఫరాలు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య, వక్ఫ్ బోర్డు తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై ఫిర్యాదులు, వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## - పెండింగ్‌లో ఉన్న నోటీసుల జారీని రెండు రోజుల్లో పూర్తి చేయాలి

## - నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:-**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులను రెండు రోజుల్లోగా పూర్తిగా అందజేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి, పారదర్శకమైన, సమగ్ర ఓటరు జాబితాను రూపొందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీ, అందజేత, హియరింగ్‌ల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.సంగారెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ సంగీత, సంబంధిత ఈఆర్ఓలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో 4,60,387 నోటీసులు జనరేట్ చేయగా, 3,07,344 నోటీసులను సంబంధిత ఓటర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన నోటీసుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి రెండు రోజుల్లోగా పూర్తి చేయనున్నట్లు సీఈఓ కు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏఈఆర్ఓలు ప్రతిరోజూ తమ పరిధిలోని సూపర్‌వైజర్లు, బీఎల్ఓలతో పెండింగ్‌లో ఉన్న పనులను సమీక్షిస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన పత్రాలను సమర్పించేలా బీఎల్ఓల ద్వారా వారికి తగిన అవగాహన, సహకారం అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల జారీని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయడంతో పాటు, హియరింగ్‌లను కూడా సకాలంలో నిర్వహించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకుండా ఈఆర్ఓలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలోని ప్రక్రియను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంగీత, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**మెదక్ (ప్రజాజ్యోతి)**

విద్యుత్ ఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందిన విషాద ఘటన పాపన్నపేట్ మండల్ పరిధిలోని చిత్రియాల గ్రామంలోని ఓ వ్యవసాయ పొలంలో సోమవారం చోటుచేసుకుంది.పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం..గాజులగూడెం గ్రామానికి చెందిన పుట్టల కుమార్ (35) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఏనె ప్రాంతంలో పెళ్లి నిర్మాణానికి సంబంధించిన ఇనుము సామగ్రిని ట్రాక్టర్‌లోకి ఎక్కిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఇనుప రాడ్డు సమీపంలోని హైటెన్షన్ విద్యుత్ సరఫరా లైన్‌కు తగలడంతో ఒక్కసారిగా విద్యుదాఘాతం సంభవించింది. ఈ ఘటనలో కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదం జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో వారు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. కుమార్ మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచినామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు మృతిని భార్య దుర్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాపన్నపేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతుడికి భార్యా దుర్గమ్మ తో పాటు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడు కుమార్ మృతితో గాజులగూడం గ్రామంలో విషాద ఛాయలు అలునల్లవాగు నీటిని వెంటనే విడుదల చేయాలి.



# నల్లవాగు నీటిని వెంటనే విడుదల చేయాలి

## - ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలి

## - కుడికాలువను అప్పగిస్తే సొంత ఖర్చులతో మరమ్మతులు చేస్తా: మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి





**కల్హేర్, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):**

నల్లవాగు నుంచి వెంటనే నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సాగునీరు అందక ఎండిపోతున్న వరి పంటలను కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.కల్హేర్ మండలంలోని ఇంద్రానగర్, కల్హేర్ గ్రామాల్లోని వరి పొలాలను సోమవారం ఆయన పరిశీలించారు. నీరందక పంటలు ఎండిపోతున్న పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలువల పరిస్థితిని పరిశీలించిన భూపాల్‌రెడ్డి, కాలువల్లో పూడిక పేరుకుపోయినా సంబంధిత అధికారులు, ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

### చివరి ఆయకట్టుకు నీరెప్పుడు?

కాలువల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా సాగునీరు సక్రమంగా ప్రవహించక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లవాగు నీటిని విడుదల చేయడంతో పాటు కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, ఎండిపోతున్న పంటలకు నీరందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

### కుడికాలువ అప్పగిస్తే .. సొంత ఖర్చులతో మరమ్మతులు

### కుడికాలువ నిర్వహణ

బాధ్యతలను తనకు అప్పగిస్తే సొంత ఖర్చులతో కాలువకు అవసరమైన మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందిస్తానని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సవాల్ చేశారు. రైతుల పంటలు కళ్లముందే ఎండిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు.సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, రైతుల ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇశ్రీతాబాద్‌లో గ్రాండ్ గా ఇందిరమ్మ గృహ ప్రారంభోత్సవం

## పాల్గొన్న టిజిఐఐసి ఛైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**
ఇశ్రీతాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని టిజిఐఐసి ఛైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం, స్థానిక నాయకుడు తూర్పు జయప్రకార్ రెడ్డి (జగ్గారెడ్డి) మరియు టిజిఐఐసి ఛైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డిల ప్రత్యేక సహకారంతో తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనందుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్‌సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లికార్జున్ పటేల్‌ఎల్లారం సర్పంచ్ మల్లేశం మంచిరెడ్డిపల్లి సర్పంచ్ మోహన్ గౌడ్ ఇశ్రీతాబాద్ గ్రామ ఉప సర్పంచ్ కట్టెకోశె శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టెకోశె నవీన్ ఆత్మకూరు బస్వారాజు గ్రామ వార్డు సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఇశ్రీతాబాద్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కాంగ్రెస్ హామీల అమలుకు ప్రజావాణిలో వినతి

**రాయికోడ్ సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు  సోమవారం అధికారులకు మెమోరాండం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిందని, అయితే ప్రభుత్వం ఏర్పడి సుమారు 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు, పేదలు, వృద్ధులు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని మెమోరాండంలో కోరారు. ప్రజావాణి ద్వారా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి, హామీల అమలుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్, సర్పంచ్ రాధా తుకారం, ప్రధాన కార్యదర్శి శంకర్, సంగమేశ్వర్, శివకుమార్, రాజు, బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# మునిపల్లి మండలంలో ప్రజావాణి కార్యక్రమం



**మునిపల్లి సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):**
సోమవారం రోజున మునిపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ప్రజావాణి కార్యక్రమంలో మండల సర్పంచులు మండల నాయకులతో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రజావాణిలో ఎంపీడీవో శ్రీనివాస్ డిటి తాసిల్దార్ ప్రదీప్ కి అందజేశామని వారన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను విస్మరించినందున పరిపాలించే అధికారం కోల్పోయిందని ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రావాలని ముక్తకంఠంతో నినాదిస్తున్నారని వారు అన్నారు . కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి శశికుమార్ ,సర్పంచులు ఇర్ఫాన్ దయానంద్ ,రమేష్ ,రాజుమల్లేశం సంగమేశ్వర్ మండల నాయకులు గడ్డం భాస్కర్ పర్శరాంగౌడ్ వెంకటేశం,శంకర్ సుధాకర్ కుతబోదిన్ తాటిపల్లి అంజన్న దుర్గయ్య, బక్కన్న ,పాండు,భాగన్న



పోల్కంపల్లి శేఖర్ మునిపల్లి నర్సింలు మేతరి మానయ్య భద్రప్ప కంకోల్ ఖదీర్ దత్తు పిల్లోడి సుదర్శన్ సురేష్ జంషీద్ తదితరులు పాల్గొన్నారు.